# నాకీ తృప్తి చాలు!

ఎన్. ప్రేమనాథ్





మీ మనస్సు మ్రుఆకాశ లాగించిన ప్రయాణమేదైనా వున్నదా?' అని ఎవరైన ప్రశ్నవేస్తే మాత్రము, 'వున్నది' అని వెంటనే తిరుపతి టు గూడూరు ప్రయాణము' అని చెప్పగలను.

నేను రైళ్ళలో ప్రయాణము చేయడము అరచేతిలో ప్రాణాలు పెట్టుకోడమే అన్నమాట నేనూ అంగీకరిస్తాను. కానీ, అమూల్యమైన ఆనందము లభించేటప్పుడు ఆ ప్రయాణము ప్రాణప్రదమైనదేకదా! అయితే ఆనందము రైలులో లభించిందనికాదు. ఆ రైలు ప్రయాణమువలన నాలో సంతోష పుష్పాలు విరబూచాయని చెప్తున్నాను.

అది జరిగి నాలుగేండ్లయ్యింది. నాకప్పటికి పెండ్లయి నాలుగు సంవత్సరాలయ్యింది. నేను ఆఫీసు పనిమీద తిరుపతి ఆ రోజు...వెళ్ళాల్సి వచ్చింది.

ప్రతిరోజువలె, గూడూరు స్టేషన్ జనరద్దీగవుంది. వచ్చేరైళ్ళు, పోయే రైళ్ళు, దిగే పాసెంజర్లు ఎక్కే పాసెంజర్లు హడావిడి.. కూలీల కేకలు. దుకాణదార్ల బేరాలు...అంతా కలిసి తిరునాళ్ళలో తిరుపతిలాగే వుంది.

నేను జనాన్ని త్రోసుకుంటూ కదలుతున్న ట్రెయిన్లో ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంటులో ఎక్కాను. ఖాళీగ వున్నచోట కూర్చున్నాను.

ఆ కంపార్టుమెంటులో పాసెంజర్లు ఎక్కువగా లేరు ఇద్దరు స్త్రీలు...ఇద్దరూ పాతికయేండ్ల వయసువారు ముగ్గురు నడివయసు మగవాళ్ళు వున్నారు వారిలో ఒకరు నిద్రపోతున్నారు. ఇద్దరు రాజకీయాలు చర్చిస్తున్నారు. 'ఆహా! నాయకులమంటూ ప్రజలను దోస్తున్నారే కానీ, దేశానేమి రక్షిస్తున్నారని' అంటు వాడు తెలపాగ ధరించిన మనిషి మధ్యమధ్య చుట్టపీల్చుతూ.

పక్కనలవగ వున్న మరోమనిషి దగ్గుతూ 'దొంగ, దొంగలు, కలిసి యిల్లును దోచినట్లు దేశాన్ని దోస్తున్నారండి.' అంటున్నాడు.

అలాగే ఏదో మాట్లాడుకుంటూ పోతున్నారు.

రైలు పచ్చని పైర్లమధ్య వెళుతూంది.

రైలు ముందుకు వెడుతూంటే, చెట్లు ఒకటొకటె వెనక్కు వెళ్ళిపోతున్నాయి.

ఆ దృశ్యము ఎంత చూసిన చూడాలనిపిస్తుంది. చూసినకొలది సౌందర్యము ఇనుమడిస్తూంటుంది. ప్రకృతిలోని అందాన్ని ఆరాధించ నేర్చిన మానవుడెంత ధన్యజీవి.

నేను ట్రెయిన్‌లో ఎప్పుడు వెళ్ళినా అలా బయటకు చూస్తూ, ప్రకృతిలో నూతనత్వాన్ని ఆస్వాదించే వాడిని.

'కిషోర్‌గారు మంచి రచయిత' అంటూంది ఆ యిద్దరిలో ఒకవనిత.

నేను తక్కున తలత్రిప్పి చూసాను

ఆ గొంతు ఎక్కడనో విన్నట్లు వుంది.

ఆ కంఠములో వేయికోకిలలు మత్తు కూసినధ్వని వినవచ్చింది.!

ఆమె తల ప్రక్కగా త్రిప్పినప్పుడు చూసాను. ఆమెను...ఎక్కడో చూచినట్లు వుంది. ఎవరామె?.. వనజ...ఆమె వనజ అబ్బ! ఎంతగానో మారిపోయిన వనజ. పదేండ్ల క్రితము కాలేజిలో బి. ఎ చదువుతున్న వనజ...నేడు...నేడు కాలము తెచ్చిన మార్పులతో ప్రౌఢత్వాని తెచ్చుకొని మెరుస్తున్న వనజ. వనజ...అంటే..

నేను బి ఎస్సి చదివేరోజులలో వనజ అదేకాలేజిలో బి—ఎ చదువుతూండేది.

వనజ...కాలేజి బ్యూటీగా వుండేది.

వనజ...క్వీన్ ఆఫ్ బ్యూటీ.

అలతాల మెరిసేకళ్లు, ముద్దొచ్చే ముక్కు, సన్నని పళ్లవరుస, పిఱుదలు దాటే శిరోజాలు, చంద్రవదనము... ఇవన్నీ కలిసి మూర్తీభవించిన సౌందర్య దేవత...వనజ.

ఆమె అందాన్ని వర్ణించాలను కోవడము, ప్రయత్నించడమూ, కవియొక్క అవివేకాన్ని సూచిస్తాయి. వర్ణనల కందని అపూర్వ, అమోఘ సౌందర్యమూర్తి. అలాంటి స్వప్నసుందరితో నా కథ ముడిపడింది. ఆ పరిచయమే చాలా నూతన రీతిలో జరిగింది. లైబ్రరీలో విశ్వనాథ వారి నవల 'లలితాపట్టణపురాణి' తీసుకొని వస్తున్నాను.

ఆమె అది చూసి. 'ఏమిటీ అది విశ్వనాథవారి నవలాండీ' అంది.

'అవును!' అన్నాను ఆమె వలకరించగానే ఆకాశాని కెగురుతూ.

'లలితా పట్టణపురాణి ! నో నైస్ ! ఆ పుస్తకము కోసమే నేను వస్తున్నాను. మీరు తీసుకుంటున్నారా ?' అంది. ఆమె కన్నులలో నిరాశచ్ఛాయలు కనిపించాయి.

'కావాలంటే మీరు చదివి యివ్వండి. ఆ తర్వాత నేను చదువుతానులే' అన్నాను. ఆడదాన్ని ఆదుకోనడమే ఆనవాయితి అయిపట్టే.

ఆమె కనులు ఆనందముతో మెరిసాయి. 'థాంక్స్' అంటూ పుస్తకము తీసుకుంది.

'మీ పేరు...' అంది.

'కిశోర్‌కుమార్. ఫైనల్ బీ. ఎస్సీ' అన్నాను.

'ఐ విల్ గివ్ ఇట్ టుమారో' అంటూ వెళ్లిపోయింది. మెరుపువలె మెరిసి వెళ్లిపోయింది,

కాని, నా జీవితములో అది మరవు లేని మధుర సంఘటన. నా అదృష్టాన్ని అభినందించాడు శేఖర్.

'నీ పుస్తకము పుణ్యాము చేసుకొందిరా' అన్నాడు మూర్తి.

'బుక్స్ ఆర్ ది బెస్టు మీడియేటర్స్ బిట్వీన్ లవర్స్' అన్నాడు రావు.

నాలో ఆనందపు పొంగివెల్లి పొంగి పోర్లింది.

*   *   *

అయితే, ఆ పరిచయము పుస్తకము

## సాకితృప్తి చాలు

యివ్వగానే ముగిస్తే మీకు ఈ కథ చెప్పవలసిన పని లేదు. ఇక్కడ నుండి అసలు కథ మొదలిడింది. ఆ మరునాటి రోజు పుస్తకము తిరిగి యిస్తూ,

'థాంక్యూ వెరిమచ్. చాల బాగు ది నవల. మీరూ చదవండి ' అంది.

'మీరు విశ్వనాథ వారి నవలలు తరచు చదువుతారా' అన్నాను.

'తరచు ఏమిటి! అతని రచనలన్నీ చదివాను. చదువుతాను. అతని చారిత్రాత్మక పుస్తకాలు చాలా ఫైన్‌గ వుంటాయి' అంది.

'అలా, అలా, కనపడినపుడంతా పుస్తక విమర్శము చేసేది. సాహిత్యమును గురించి మాట్లాడేది. నాకు సాహిత్యమంటే మహ పెద్ద ప్రేమ అయినందున మా మధ్య

## రెండు ధ్రువాలు

సముద్రాన అలలే నిశి
జనియించదు అలజడి
మనిషికి కలమాపనిది
మధురమైన బ్రతుకులేదు !

కాకి అరవులేని సమయాన
కోకిలపాటకు విలువలేదు
పిల్లి యింట్లో దూకినప్పుడే
ఎలుక పరిస్థితి తెలుస్తుంది !

చుక్కలు లేనినాడు గగనాన
విశికన్య అందం తెలియదు
ఎడారిలో నడుస్తున్నప్పుడే
సిమెంటురోడ్డు గుర్తొస్తుంది

కన్నులు కన్పించ నప్పుడే
దృష్టికోసం ఆవేదన !
విశ్వమంత వ్యాపించిన
పరమాత్ముని అన్వేషణ !

అంబలి దొరకని నాడే
ఆహారం కోసం ఆరాటం !
అమృతాన్ని చూసిన క్షణాన
సురల కసురలకు పోరాటం !

మట్టిలోని మాణిక్యం.
బయటకు తీసిన విలువ పెరుగు
చిట్టిడివి సింహరాజా,
గర్జించిన హడలెత్తును !

—గంధం జోయెల్.

స్నేహలత లేచి విరబూసేందుకు ఎక్కువ కాలము పట్టలేదు.

'వీలున్నప్పుడల్లా మా యింటికి రండి' అనేది.

నేను వెళ్లేవాడిని. వనజ నాన్న కూడ సాహిత్యాభిమాని కావడము మూలాన మును రసు సాహిత్యముపై పర్చిస్తూండేవారము.

మా మధ్య వికసించినది స్నేహలత మాత్రమే. అది ప్రేమలత కాదని నేను గ్రహించి యుంటే వనజ నాకు దూరమయ్యేది కాదు.

మా పరిచయము జరగక పూర్వమే వనజపై ప్రగాఢాభిమానము, అంతులేని ఆరాధన నా హృదయములో అలముకొని నా హృదయములో పెన్నెలగ వికసిస్తూండేవి.

వనజ నాలో సన్నిహితముగ మాట్లాడటము వలనా, నేనూ అందవికారిని కానందున, ఆమె నన్ను ప్రేమిస్తున్నదేమోనని అనుమానము, వెల్లడిచేయలేక బాధపడుతున్నదేమోనని సానుభూతి నాలో ఏర్పడ్డాయి.

'ధైర్యే సాహసే లక్ష్మి' అని ఆమె అభిప్రాయమేమిటో కనుక్కుందామనుకున్నాను.

వనజతో ఏకాంతముగా మాట్లాడే సమయానికి ఎదురు చూస్తూ యున్నాను.

ఆ రోజు వాళ్ల నాన్న బెంగుళూర్‌కు వెళ్లాడు. నేను వెళ్లగానే, వజన 'హలో కిశోర్. కూర్చో' అంది. సోఫాలలో ఎదురెదురుగా కూర్చున్నాము.

నన్ను ఒక సమస్య వేధిస్తూండడము మూలనా, ఎలా ప్రస్తావిద్దామా అని ఆలోచిస్తూ, అధైర్యపడుతూ, తిరిగి అంతలోనే స్థైర్యము అలవరచుకుంటున్నాను.

వనజ ప్రారంభించింది 'ఈ నవల్లో చూడండి, హీరో హీరోయిన్ వున్నారు. ఒకరి నొకరు ప్రేమించుకుంటూనే యున్నారు. కానీ, అతని అభిప్రాయమేమిటోనని ఆమె, ఆమె మనస్సెవరికోనని అతను యిలా మనస్సులలో సంఘర్షణ పడుతూ, కాలాన్నంతా కార్చివేస్తారు. ఆ తర్వాత ఆమె వివాహము అన్యునితో జరిగిపోతూంది తండ్రి ప్రోద్బలముతో. అతను విరాగి అయిపోతాడు. ఆమెకూడ దాదాపు అదేస్థితిలో సంసారం చేస్తూం

పెరిగింది. ఇలా వారి జీవితాలు బండపాలు కావడానికి కారణమేమిటి' అంది.

'ప్రేమగాధ ప్రస్తావించిందేమిటి' అని నేనాశ్చర్యపోయాను.

ఆమె వదనము అమాయికంగా ఉంది. అంతకుమించి తెలుసుకోవాలనే తపన వుంది.

'సమస్య గెల్చుకోవటానికి వారిలో లోపించింది ధైర్యసాహసాలు. క్విక్ రిజల్యూషన్' అన్నాను నేను.

'అంతేనంటారా! విధి కాదంటారా?'

'విధి అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వారి జీవితాలలో అలా జరగాలని విధి నిర్దేశించింది' అన్నాను నేను.

నేను విధిని ఎక్కువగా నమ్ముతాను. అయితే పురుషప్రయత్నమును నమ్మనని కాదు. మానవుడు తన శక్తి తీరా కష్టపడి ఆపైన విధికి వదలివేయాలి. విధినే దేవుడంటాను.

నా జీవితాన్ని విధి ఎలా నిర్దేశించిందో చూడాలనుకొన్నాను.

'నేను మిమ్మల్ని మనసార ప్రేమిస్తున్నాను. మీరు నన్ను ప్రేమిస్తున్నారా' అన్నాను నాలుక కూడ దీసుకుంటూ.

ఆమె తక్కువ 'షాక్' తిన్నట్టు చూసింది. ఆమె చూపులలో నాకు కనపడిన సోదరభావము తలుచుకుంటే గుండె పిండైపోతూంది. బహుశా, అది ఆకాశాని కెగరాలని ప్రయత్నించే అల్పుడిపై చూపిన సానుభూతి కాబోలు.

'సారీ, నాకలాంటి ప్రేమాగీమాలు తెలియవు' అంది.

అంతటితో ఆపివుంటే బావుండేది. కానీ, తిరిగి యిలా అంది. 'సాహిత్యసీమలో బంగారు పంటలు పండించి సాహిత్య లక్ష్మికి నైవేద్యముచేసే రచయితను చేబట్టాలని నా ఆశయము' నాలో అప్పటికి రచయిత ప్రవేశించలేదు. రచనా శక్తి వెలువరించలేదు.

ఆ తర్వాత నేను వారి యింటికి వెళ్ళడము మానుకొన్నాను. ఆమె స్నేహపూర్వకముగ రమ్మనేది కాని, షై ఫీలయ్యి వెళ్ళేవాడిని కాను.


వాళ్ళ నాన్న దారిలో కనపడి 'ఏమిటి ఈమధ్య రావడంలేదే' అని పలకరించితే, ఎగ్జామినేషన్స్ అనే సాకుతో తప్పుకొనే వాడిని.

అంతే. ఫైనల్ అయిపోగానే స్వగ్రామానికొచ్చాను. ఇప్పుడు గవర్నమెంటు జాబ్ చేస్తున్నాను.

* * *

వనజ ప్రక్కనీడలో కబుర్లు చెబుతున్నది.

'ఆమె రచయితనే వివాహము చేసు



ఎడమవయిపు సెచెల్లెస్ ద్వీపసుందరి, కుడివయిపు బొమ్మలోని అమ్మాయి మిస్ జమైకా— [ఆమె పేరు బెట్సీ ఏన్ లండన్.] (—నాఫెన్).

# నాకీ తృప్తి చాలు

కుందో? లేదా?' అనే అనుమానమూ నన్ను పీడిస్తూ వుంది.

కాస్త వనజతో మాట్లాడాలంటే నాకు సిగ్గువేస్తోంది. చిన్నతనమనిపిస్తోంది. అందుకే ఆ వారము పత్రికను చూస్తూ కూర్చున్నాను. రాజకీయనాయకులు యింకా కదరుతునే యున్నారు.

వనజ ఏదో చదువుకుంటూంది.

రైలు ఎల్లకూరుస్టేషన్‌వద్ద ఆగింది. ఆ స్టేషన్ అంత హడావిడిగా లేదు. పని లేసి అలసి సొలసిన పల్లెపడుచువలె తూగుతూంది.

'హలో కిషోర్' అంటూ 'హడావిడిగ వచ్చాడు నా ఫ్రెండ్ శేఖర్.

'రచయిత కిషోరుగారు! మీదర్శన భాగ్యమే కరువాయనే' అన్నాడు ఆయాస ముగ రొప్పుతూ ఆనందాన్ని పుంజాకొని.

శేఖర్‌నా నా ఆప్తమిత్రుడు. వాణ్ణి అకస్మాత్తుగ చూడగానే నాకు చాల సంతోషమయ్యింది.

శేఖర్ అనిన 'రచయిత కిషోర్' వనజ విన్నది కాబోలు, ఆమె అడిగింది శేఖర్‌ను.

'ఏమండీ, అతను ప్రఖ్యాత రచయిత కిషోర్‌గారా' అంది.

'అవునండి. నేనూ, వీడూ బి. టి. కాలేజిలో...' అరే, మీరు వనజగారు కదండీ' అన్నాడు.

'అవును' అంది ఆశ్చర్యపోతూ.

'మీరు కిషోర్ కదా' అంటూ 'ఏమండి కిషోర్, నన్ను మరచిపోయారా! రచయిత అయివారటనే' అంది.

'అరే, లేదు, మిమ్మల్ని మరచి పోలేదు. చాలాకాలము తర్వాత కలిసాము కదా గుర్తు పట్టేందుకు కొంచెముకాలము కావలసొచ్చింది' అన్నాను నేను.

'ఇదుగోనండి. మీరు వ్రాసిన నవల 'మనస్సాక్షి' చదువుతున్నాను. నేను రచయిత కిషోర్‌గారు వీరో అనుకున్నాను. మీరేనా?...మీరు కాలేజిలో చదివేటప్పుడు రచనలు చేయలేదనుకుంటాను' అంది.

విజమే! అప్పుడు నాలో రచనాశక్తి లేదు. అయితే సాహిత్యమంటే అభిమానముండేది. నా విమర్శనాశక్తికి నాస్నేహితులు మెచ్చుకొనేవారు. వనజ నన్ను తిరస్కరించడముతో వనజ మయమైన నాహృదయము దెబ్బతినింది.

నా హృదయము చలించింది.

నా హృదయము స్పందించింది.

నా హృదయము తపించింది.

చలింపుకు భావము, స్పందనకు రసము తపనకు రచనాశక్తి నాలో వుద్భవిల్లింది.

అంతకు ముందే నాలో అజ్ఞాతముగ రచనాశక్తి వుండి వుండాలి.

శోకతప్తుడైన వాల్మీకి నోట ఒక అద్భుతశ్లోకం వెలువడింది.

అలాగే, ఆశాశిఖరాలనుండి జారిన నాలో రచనాశక్తి వుద్భవించింది

నా రచనలెన్నో వివిధ పత్రికలలో ప్రచురింప బడ్డాయి. నా కీర్తి ఇంటా బయట మార్మోగింది; మార్మోగుతూంది.

'ఏమిటీ ఆలోచిస్తున్నారం'ది వనజ.

'వాని శ్రీమతిని గురించి అయి వుంటుంది' అన్నాడు శేఖర్.

ఫక్కున నవ్వింది వనజ. ఆమె ప్రక్కనున్న ఆవిడకూడ నవ్వుతూంది.

నేను చిలకరి జల్లులాంటివారి నవ్వులకు తేర్కొన్నాను. వనజ యింకా నవ్వుతూంది. అలా నవ్వేటప్పుడు వనజకు బుగ్గలు సొట్టలు పడతాయి. అప్పుడు ఆమె సౌందర్యము యింకా ఇనుమడిస్తుంది




వనజ మెడలో మంగళసూత్రము మెరుస్తూంది.

'ఏమిండి, వనజగారు! మీ రెక్కడ వున్నారు. యిప్పుడు ఎక్కడికి వెళుతున్నారు.? నాన్నగారు బాగున్నారా' అన్నాను ప్రశ్నల బాణాలను అంబులపొది నుండి తీస్తూ.

'అబ్బ ఆగండి రచయితగారు! నేను తిరుపతిలో వుంటున్నాను. నా భర్త రచయితకాదు కాని ఒక ఇంజనీరు' అంది.

చివరివాక్యము అనేటప్పుడు ఆమె కనులలో నిరాశ, నీడలు పరచుకొని యుండి యుంటాయని నా అనుమానము.

అంతే! ఆమె యింకా ఏదో మాట్లాడుతూ వున్నది. అదేదో నేను వినలేను. నా మనస్సు విజయగర్వముతో వూగుతూ వుంది.

నేను రచయిత నయ్యాను. కాని వనజ భర్త రచయిత కాడు. ఆమె ప్రతిజ్ఞ అడ్డదారి పట్టింది బహుశా, వనజ గతించినదానికి బాధపడుతూ వుండాలి. వనజపల్కిన ప్రశంసా వాక్యాలు చాలు! అసమర్థునిగా నిర్ణయించిన వనజే నన్ను పొగడుతూ నీ అభిమాన పాఠకురాలిని అంటూవుంటే నా మనస్సు ఆనంద తరంగాలలో వోలలాడి పోయిందని చెప్పటము అనవసరము.

చాలు, నాకీ తృప్తి చాలు.!

స్త్రీచే మన్నింపబడటము కంటే పురుషునికి కావాలసిన దేమున్నది ? అందులో తన్ను తిరస్కరించిన స్త్రీయే ప్రశంసించితే ఆ మానవుని ఆనందానికి హద్దు లేవి ?

చాలు! నాకీ తృప్తి చాలు!

'మీరు రచయితనే వివాహము చేసుకోవాలనే అసిధారా వ్రతస్థులై యుండేవారే' అని నేను అనివుంటే వనజ ఏమి జవాబిచ్చేదో నా కిప్పటికీ తెలియదు.

బహుశా, అరుణిమదాల్చిన తన వదనాన్ని సిగ్గుతో ముకుళించి యుండేది.